మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న సీఐ చందన

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సెంట్రల్‌జోన్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ చందన పిలుపునిచ్చారు. అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం కవాడిగూడ డివిజన్ బండా నగర్ కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సీఐ సత్కరించారు. తల్లిదండ్రులు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. మహిళలను ప్రోత్సహించేందుకు అప్సా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పి. నాగవాణి, అప్సా కో-ఆర్డినేటర్ బొట్టు రమేష్, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, నర్సమ్మ, సరస్వతి బీజేపీ సీనియర్ నాయకుడు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సత్యవాణిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

మహిళా ప్రముఖులకు పురస్కారాలు

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గీతా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాయగానసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రముఖులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఉత్తమ మహిళా శిరోమణి పురస్కారాన్ని ప్రముఖ గాయని ఆమని, తదితరులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆధ్యాత్మికవేత్త జి. సత్యవాణిని సన్మానించారు. సంస్థ సభ్యులు గీత, విజయలక్ష్మి, కోలేటి దామోదర్‌గుప్తా, దైవజ్ఞ శర్మ, డా.జయంతిరెడ్డి, సుధారాణి, బేబి తదితరులు పాల్గొన్నారు.

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

హైదరాబాద్ : అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన **సేవా రత్న, విశిష్ట పురస్కారం మరియు జాతీయ స్థాయిలో "వైద్యశ్రీ" అవార్డ్స్ అందుకున్న వడియార మల్లిఖార్జునుడు.**



వైద్యానికి దారి తీసిన విధానం

గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపోసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

20, 21, 22, 23 తేదీల్లో ఆర్.సి.ఐ రోడ్, దాతు నగర్ కమ్యూనిటీ హాల్ రోడ్ నం.10 దగ్గర, జగదాంబ ట్రేడర్స్ ఎదురుగా, బాలాపూర్, హైదరాబాద్ నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ.100/-. పెద్దపులిపిరికి (**సైజును బట్టి చార్జి చేయబడును). ఈ పులిపిరి వైద్యం షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా చేయించుకోవచ్చును.** ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9440251969** ను సంప్రదించగలరు. మరిన్ని వివరాలకు youtube: pulipiri mallikarjun లో చూడండి

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్టేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 27 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.


పవర్ బోరింగ్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జి. రచనశ్రీ అన్నారు. మంగళవారం కవాడిగూడ డివిజన్ హుందాబాగ్‌లో చెడిపోయిన పవర్ బోరింగ్ మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు, మురికివాడల్లో నిరుపయోగంగా ఉన్న పవర్ బోరింగ్, హ్యాండ్ పంప్ బోరింగ్‌లకు మరమ్మతులు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు జి. వెంకటేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీకరెడ్డి, మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

బ్యాలెట్ పద్ధతిలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాలి

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బ్యాలెట్ పద్ధతిలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాలని దళిత బహుజన పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ ప్రభుత్వం కలుషితం చేసిందని ఆరోపించారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌కు సహకరించమని కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్‌పై ఒత్తిడి చేయడం వల్లే ఆయన రాజీనామా చేశారని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు షేక్‌బాషా, బీరం సతీష్ కుమార్, కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు శంభురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై పునరాలోచన చేయాలి'

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దుబ్బాక యాదయ్య, బి.పద్మారావు డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడారు. హెచ్‌ఆర్‌ఏ తగ్గింపు బాధాకరమన్నారు. యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పి.సుభాష్, ఎస్. సురేష్, వల్లూరి బాబు, బి.డి.రావు, ఎం.రవీందర్, పి.ప్రభాకర్ పాల్గొన్నారు.


దేవేందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న వంగా బాలరాజ్‌గౌడ్ తదితరులు

ఐక్యత లేకపోవడం వల్లే బీసీల వెనుకబాటు

- మాజీ హోం మంత్రి దేవేందర్‌గౌడ్

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాజ్యాధికార సాధనకు బీసీలు కృషి చేయాలని మాజీ హోం మంత్రి టి. దేవేందర్‌గౌడ్ అన్నారు. ఆదర్శ కిరణం సంస్థ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వెనుకబడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్, సంస్థ చైర్మన్ వంగాల బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమిత్రలను రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని ముఖ్య కార్యనిర్వహణాధికారి విశాలాక్షి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం హర్షణీయమని ఆరోగ్య మిత్రల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గిరియాదయ్య, ఎం.కుమార్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆరోగ్య మిత్రలందరికీ ఉద్యోగ భద్రతతోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని కోరారు.

నివాళి



సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని ఐద్వా కార్యాలయంలో మంగళవారం జరిగింది. జాతీయ బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్‌పర్సన్ శాంతాసిన్హా ముఖ్యఅతిథిగా పాల్గొని స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి

బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

- ఎంపీ ఆర్.కృష్ణయ్య


మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న 56 బీసీ కులాలకు ఒక్కో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. 8 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం వల్ల కొన్ని కులాలకే ప్రయోజనం జరుగుతుందన్నారు. మంగళవారం విద్యానగర్‌లో బీసీ భవన్‌లో బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య ఆధ్వర్యంలో 13 బీసీ కుల సంఘాల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. ఏపీలో కులానికి ఒక కార్పొరేషన్ ఉందని, తెలంగాణలో కూడా అలా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న 12 ఫెడరేషన్‌లను కార్పొరేషన్‌లుగా మార్చాలని, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీకోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ట్యూషన్, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, వివిధ బీసీ సంఘాల అధ్యక్షులు అనంతయ్య, నీలవెంకటేష్, సి.రాజేందర్, కోటేశ్వరి, వంశీ కృష్ణ, నిఖిల్ పటేల్, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణగౌడ్, కృష్ణయాదవ్,నర్సింహగౌడ్, విజయ కుమర్‌గౌడ్, శివకుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో మరోసారి కమలం జెండా..


సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరోసారి కమలం జెండా ఎగిరి తీరుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరో 11 ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. మంగళవారం బర్కత్‌పురలో బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అధ్యక్షతన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి సమక్షంలో డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యనిపుణుడు కేఎస్ సోమశేఖర్‌రావు, బాగ్ అంబర్‌పేట డివిజన్‌కు చెందిన మల్లారెడ్డి, పలువురు మహిళలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర నేత గీతామూర్తి, మాజీ కార్పొరేటర్ అడపా చంద్రమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గౌడ కులస్థుల సంక్షేమానికి కృషి

- రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్


అనిల్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.యాదగిరిగౌడ్ తదితరులు

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గౌడ కులస్థుల సంక్షేమం, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సికింద్రాబాద్‌జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అనిల్‌కుమార్ యాదవ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థికి గౌడ కులస్థులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం కార్యదర్శి సీహెచ్.జహంగీర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి అమర్‌నాథ్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఎం.మారయ్యగౌడ్, టి.శివకుమార్‌గౌడ్, కార్యదర్శులు ఎం.శివకుమార్‌గౌడ్, ఆకుల రమేష్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.గోపాల్‌గౌడ్, కోశాధికారి టి.వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

60 శాతం మార్కులు సాధించిన దళిత విద్యార్థులందరికీ

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం వర్తింపజేయాలి


మాట్లాడుతున్న చింతా భగవాన్ ప్రసాద్

బర్కత్‌పుర, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దరఖాస్తు చేసుకున్న దళిత విద్యార్థులందరికీ అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకాన్ని వర్తింపచేయాలని నేషనల్ ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత భగవాన్ ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ జయరాం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎడవెల్లి నర్సింహ, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. పథకానికి రెండువేల మంది దరఖాస్తు చేసుకుంటే 200 మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారని, 60శాతం మార్కులు సాధించిన విద్యార్థులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు. ఎస్సీ సబ్‌ప్లాన్‌ను, అట్రాసిటీ యాక్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం జనరల్ కోటా కింద సీట్లు పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకోకుండా తల్లిదండ్రుల నుంచి అఫిడవిట్ తీసుకుంటున్నారని అన్నారు. స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

వీడిన హత్య కేసు మిస్టరీ.. నిందితుడి అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బాగ్‌లింగంపల్లి మీనాక్షి టిఫిన్ సెంటర్ ఎదుట ఫుట్‌పాత్‌పై శనివారం రాత్రి జరిగిన వృద్ధుడి హత్యకేసు మిస్టరీ వీడింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు నాగరాజు, యశ్‌పాల్ రెడ్డి వివరాలు వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన చేపూరి నరేందర్(41) ఏడాది క్రితం నగరానికి వచ్చి క్యాటరింగ్ చేసే వారి వద్ద పనిచేస్తున్నాడు. బాగ్‌లింగంపల్లిలో కూరగాయల షాపులో పనిచేస్తున్న శాస్త్రిగోపాల్(72)తో నరేందర్‌కు పరిచయం ఏర్పడింది. చెడువ్యసనాలకు, మద్యానికి అలవాటుపడ్డ నరేందర్ సుందరయ్యపార్కువద్ద శాస్త్రి గోపాల్‌తో కలిసి నిద్రపోయేవాడు. ఈనెల 17వ తేదీ ఉదయం పార్కు వద్ద గల పాన్‌షాపు పక్కన శాస్త్రిగోపాల్ తన లగేజీని భద్రపరచడాన్ని నరేందర్ గమనించాడు. తన దుస్తులు, సామాన్లను కూడా అక్కడ ఉంచాలని కోరగా శాస్త్రిగోపాల్ అంగీకరించలేదు. క్రోధోదిక్తుడైన నరేందర్ అదేరోజు రాత్రి మీనాక్షి హోటల్ ఎదుట ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న శాస్త్రిగోపాల్ తలపై బండరాయితో మోది హత్య చేసి పారిపోయాడు. కేసు దర్యాప్తు ప్రారంభించిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడు నరేందర్‌ను మంగళవారం నల్లకుంటలో అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అతడిని చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు.

సిరిసిల్ల ఎస్పీ వ్యాఖ్యలను ఖండించిన 'అరుణోదయ'

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అరుణోదయ సంస్థను నిషేధిత సంస్థగా సిరిసిల్ల ఎస్పీ చేసిన వ్యాఖ్యలను ఆ సంస్థ ఖండించింది. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షుడు మోహన్ బైరాగి, ప్రధాన కార్యదర్శి మల్సూర్, గౌరవ అధ్యక్షురాలు విమలక్క మాట్లాడారు. 1974లో ఏర్పడిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) నేటికీ ప్రజల కోసం గళం విప్పి పనిచేస్తోందన్నారు. ప్రజల మన్ననలు పొందిన తమ సంస్థను సిరిసిల్ల ఎస్పీ నిషేధిత సంస్థగా అభివర్ణించడం తగదన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమ కార్యకర్తలపై తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న విమలక్క, మోహన్ బైరాగి


ఉపాధ్యాయురాలికి నియామకపత్రం అందజేస్తున్న స్వరూపరాణి

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ముషీరాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా సంయుక్తాధ్వర్యంలో ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యామండలి డిప్యూటీ ఐవోఎస్ స్వరూపరాణి విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ఇద్దరు ఉపాధ్యాయులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిజిటల్ క్లాస్‌లు, కంప్యూటర్ శిక్షణ విద్యార్థుల ఉన్నత విద్యకు దోహదపడతాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రతినిధులు రాధా కృష్, శ్రావణి, కీర్తన, అరుణాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రత్నం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం యాదగిరి

అవినీతిపై యువత పోరాటం చేయాలి

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): యువతీ, యువకులు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో అవినీతిపై పోరాటం చేయాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో షాహీద్ భగత్‌సింగ్ స్మారక యువజనోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర యువజన శాఖ సహకారంతో యువ కవి - గాయకుల సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మారేది ప్రభుత్వాలు తప్ప పాలన కాదన్నారు. సునీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జయరాజు, డీవైఎఫ్ఐ నాయకులు కె.విజయ్‌కుమార్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి : టీడీపీ

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలు విశ్వాసఘాతకులుగా వ్యవహరించారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు వారిని అవమానించడమేనని, క్షమాపణలు చెప్పాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి. సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు మూడోసారి గెలిపించలేదనే అక్కసుతో కేసీఆర్ ఇలా మాట్లాడటం తగదన్నారు. కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నాగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రగతి శీల భవన నిర్మాణ కార్మికసంఘం(ఐఎఫ్‌టీయూ) హెచ్ 74 నేతలు కోరారు. ఈ మేరకు మంగళవారం కార్మిక కమిషనర్ ఎస్. కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం హన్మేష్, ప్రధానకార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ.. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో కార్మికసంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజు, కృష్ణ, బాలు, దేవానందం తదితరులు పాల్గొన్నారు.


సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన అంబేడ్కర్ కళాశాల జట్టు

సాఫ్ట్‌బాల్ విజేత అంబేడ్కర్ కళాశాల జట్టు

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పలు కళాశాలలకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. అంబేడ్కర్ కళాశాల జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచింది. సర్దార్ పటేల్ కళాశాల జట్టుపై 9-2 తేడాతో గెలుపొందింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీల సెక్రటరీ డాక్టర్ కె.కృష్ణ, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్‌తోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ షీల్డులు అందజేశారు.

ధర్మసమాజ్ పార్టీ

పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జీల నియామకం

బర్కత్‌పుర, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలను నియమిస్తున్నట్లు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారథన్ మహారాజ్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అన్నెల లక్ష్మణ్, భువనగిరి ఇన్‌చార్జిగా దుర్గాప్రసాద్ మహారాజ్, సికింద్రాబాద్‌కు రాసాల వినోద్‌యాదవ్, చేవేళ్లకు రాఘవేంద్ర ముదిరాజ్, నల్లగొండకు తలారి రాంబాబు, కరీంనగర్‌కు చిలువేరు శ్రీకాంత్, నిజామాబాద్‌కు కండెల సుమన్, హైదరాబాద్‌కు గడ్డం హరీష్‌గౌడ్, వరంగల్‌కు మేకల సుమన్, మహబూబాబాద్‌కు రవ్వభద్రమ్మ, మహబూబ్‌నగర్ నగర్ నియోజకవర్గానికి జి. రాకేష్‌ను నియమించినట్లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

శివకుమార్‌కు ఉత్తమ కన్స్యూమర్ యాక్టివిస్ట్ అవార్డు


అవార్డు అందుకుంటున్న శివకుమార్

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ కన్స్యూమర్ యాక్టివిస్ట్ అవార్డును కవాడిగూడకు చెందిన గుడపర్తి శివ కుమార్ అందుకున్నారు. ఈనెల 15న అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షుడు పి. నవీన్ శర్మ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ.. ఉత్తమ కన్స్యూమర్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. వినియోగదారుల హక్కుల సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు, కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రశంసలందుకున్న నాటక ప్రదర్శనలు

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): శివాని ఆర్ట్స్, వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో శ్రీకృష్ణరాయబారంతోపాటు కళారాజ్యం నాటక సంస్థచే రామభక్త హనుమాన్ నాటకం ప్రదర్శించారు. హనుమాన్ నాటకంలో ఆంజనేయుడుగా మున్నంగి జగన్, గరుత్మంతుడుగా సాల్వాచారి, నారదుడుగా గాబ్రియేల్, సత్యభామగా సాయిలక్ష్మి నటించారు. కృష్ణరాయబారం నాటకంలో కృష్ణునిగా మున్నంగి దయాకర్, దుర్యోధనుడిగా సాంబశివరెడ్డి పోటాపోటీగా పద్యరాగాలాపనతో ప్రేక్షకుల ప్రశంసపొందారు. ఇతర పాత్రల్లో మల్లాది వెంకటరమణ, శ్రీరామ్ తదితరులు నటించారు. తెలంగాణ ప్రాచీన కళారూపం చిందుయక్షగానాన్ని చెన్నయ్య పుల్లయ్యల బృందం ప్రదర్శించింది.